శ్రీ కొటిపల్లి పామయ్యగారి శతకము

SL No 605

13566

శ్రీ

శ్రీసోమేశ్వరాయనమః.

శ్రీకోటిఫలి సోమేశ్వరశతకము

:o:

"శివరాత్రి నిన్ను నొకపరి
స్తవమొనరుచు నేని ; నెట్టిజాల్ముం డైనన్
భవబంధ విమోచనుండై
భవదాప్తుండగును గోటిఫలి సోమేశా !"

ఇయ్యది

శ్రీఆకొండి రాజగోపాలము గారి

ప్రియమిత్రులును

నగరం బోర్డు మిడిల్ స్కూలునందలి తెలుఁగు

పండితులునగు

బాలకవి ; గున్నేపల్లి అక్షయలింగము గారిచే

రచియింపఁబడి

అమలాపురము

శ్రీమారుతీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

1921

రిజిష్టరు] [వెల 0—1—0

పీఠిక

శ్రీమదనంతపుణ్యనిలయంబగు నీభరతఖండంబున దక్షిణదేశమునందలి సుప్రసిద్ధపుణ్యక్షేత్రములలోఁ గోటిఫలి యొకటియైయున్నది. ఇచటి తీర్థదైవతంబులు రెండునుమహాత్త్రప్రభావ సంపన్నంబులై యతులమోక్షదాయకంబులై యుండుటంజేసి శివరాత్రికి వేనవేలు తైర్థికులిచ్చటికి వచ్చుచుండుట జగత్ప్రసిద్ధము. శ్రీసోమేశ్వరస్వామివారి దర్శనమాత్రంబున భక్తజనంబులకుఁ గోటిపుణ్యఫలంబులు ప్రాప్తమగుటఁజేసియు, మాతృగమనదోషాపహారిణియనన్యసాధారణయశోవిరాజితయగు నిచ్చటి గౌతమీపుణ్యతరంగిణి యందుఁగ్రుంకులిడి దానాదికమొనర్చు భక్తజనంబులకుఁ గోటిమడుంగులు ఫలములభించుటఁజేసియు నీక్షేత్రమన్వర్థాభిధానయై విరాజిల్లుచున్నది. ఈపుణ్యక్షేత్రము శ్రీశ్రీశ్రీ విజయనగరము మహారాజావారి పరిపాలనమునందు నెగడుచున్నది

ఏవంవిధగుణగరిష్ఠంబగు నీపుణ్యక్షేత్రంబున కధీశ్వరుండగు సోమేశ్వరుని కంకితంబుగ నీశతకమును రచించి తన్మహాపావనత్వమును గాంచిన శ్రీయుత బాలకవి గున్నేపల్లి అక్కయలింగముగారెంతయుఁ బ్రశంసనీయులు. [illegible]

నగరసంస్థానాధిపతులు వీరికవిత్వరచనకును, వీరొనర్చినయీ పద్యమునకును అభినందించి యీకవిగారిని బాగుగ బహూకరించియున్నారు.

ఈకవిగారు శ్రీవృద్ధగౌతమీతీరస్థ మురమళ్ళపోలవరగ్రామవాస్తవ్యులును, “శ్రీకాశీవిశ్వేశ్వర, వీరలింగశతక, శివమహిమానువర్ణనా” ద్యనేకగ్రంథకర్తలును, గిరిశేషులనగు శ్రీబాణకవిగారికిఁ బుత్రులును, శ్రీపీఠికాపురసంస్థానాధీశులచే సమ్మానాదికమందిన శ్రీమృత్యుంజయకవిగారికి ననుజులునయియున్నారు. వీరింకను బాల్యావస్థయందున్నను వీరికవిత్వమట్లుగాక సర్వలక్షణసంపన్నమై ప్రౌఢకవిసమాదరణీయమై విలసిల్లుచున్నది. అందులకీశతకమే యించుక నిదర్శనముకాఁగలదు. భక్తజనవశంకరుండగు శ్రీసోమేశ్వరుండు వీరికి తోఁడధికసరసకవిత్వసంపదయును, జిరాయురైశ్వర్యాభ్యుదయంబులును, రసజ్ఞులై వీరిని సత్కరించిన శ్రీవిజయనగరాధీశులకు సకలశ్రేయోభివృద్ధులను బ్రసాదింపుఁగావుతమని ప్రార్థించుచున్నాఁడ.

అమలాపురము
18-2-1931

ఇట్లు విద్వద్విధేయుఁడు,
బండారు తమ్మయ్య.

రత్నపంచకము

కం॥ శ్రీవిజయరామగజపతి
భూవరుఁడు భవత్కటాక్షమునఁ గదా? నీ
సేవాతత్పరుని నను ను
భావాఢ్యునిఁ జేయుటరయ హర! సోమేశా॥ 1

కం॥ శ్రీరమ్యుని యువరాజగు
నారాయణగజపతిని, ననారతముఁ గృపా
పారీణతఁ గాపాడఁగ
భారము నీయదియ దేవ! భవ! సోమేశా॥ 2

కం॥ చేతోత్సవమై గజపతి
ధాత్రీశుని పాలనమునఁ దగు గోటిఫలి
క్షేత్రము భక్తజనస్తుతి
పాత్రతఁగను నీకతమున భవ! సోమేశా॥ 3

కం॥ మానితమై మోక్షరమకుఁ
దానకమై యెల్లపుడును దనరెడునీ స్వ
స్థానముగు గోటిఫలిసం
స్థానమునధిపతిని బ్రోవు దయ సోమేశా॥ 4

కం॥ ధర విజయనగరగజపతి
పరిపాలనమెపుడు సౌఖ్యభాజనమయి ను
స్థిరకీర్తి గాంచుఁగావుతఁ
గమదయాసాంద్ర! గోటిఫలిసోమేశా॥ 5

శ్రీరస్తు.

శ్రీకోటిఫలిసోమేశ్వరశతకమ్

:o:

కం॥ శ్రీమదుమాహృదయేశా!
భూమోన్నతగుణనివేశ! భువనాధీశా!
ప్రేమాంచితహృత్కోశా!
వ్యామోహవినాశ! కోటిఫలిసోమేశా॥ 1

కం॥ స్మరియింతుఁ గృతిసమాప్తికి
సురుచిరతరమృదులబాహు, సుందరదేహుల్
బరిహృతఘనప్రత్యూహుల్
వరమూషకవాహుఁ గోటిఫలిసోమేశా॥ 2

కం॥ అనురూపవచోలబ్ధికి
వినుతింతు వినీలవేణి వీణాపాణిన్
వినమితబహుగీర్వాణిన్
వనజాననురాణిఁ గోటిఫలిసోమేశా॥ 3

కం॥ నిరతము శ్రీవీరేశ్వర
కరుణాసంజనిత చతురకవితావిభవ
స్ఫురణుఁడగు బాణకవిగురు
వరునిఁ బ్రశంసింతుఁ గోటిఫలిసోమేశా॥ 4

కం॥ శ్రీమహితపీఠికాపుర
భూమీశ సమాదరప్రమోదితహృదయుం
డౌ మృత్యుంజయకవి గుణ
ధాము మదగ్రజుఁ దలంచెదను సోమేశా॥ 5

కం॥ క్రతుభుగ్వరనుతభోగా
దితితనయ మృణాళనాగ! దితభవరోగా
శ్రితవత్సలతాభోగా!
యతులిత భక్తానురాగ హర సోమేశా॥ 6

కం॥ పురహర మురహరశర శం
కర మునివరవినుత శశికరధర స్మరసం
హర రజతకుధరచర సుర
పరిచర జగదీశ కోటిఫలిసోమేశా॥ 7

కం॥ అనుపమ దయానదీపా
మునిమానసభవ నదీప భుజగకలాపా
కనకశిలోచ్చయచాపా
వనజనయనరోప కోటిఫలిసోమేశా॥ 8

కం॥ నిగమాంతవినుతశీలా
నగజాతమనోనుకూల నతదిక్పాలా
ఖగవాహసహ్యాతేలా
యగణితగుణజాల త్రిపురహర సోమేశా। 9

కం॥ దురితవిమోచనసూత్రా
వరభక్తోద్యానచైత్ర వర్ణితగాత్రా
పరమకృపారసనేత్రా
పరమేష్ఠిస్తోత్రపాత్ర భవ సోమేశా॥ 10

కం॥ సరసీరుహారిపుధరణా
పురదానవగర్వహరణ భుజగాభరణా
దురితాంభోనిధితరణా
హరివందితమృదులచరణ హర సోమేశా॥ 11

కం॥ వందనము దనుజసంహర
వందనము సుధాకరధర వందనము హరా
వందనము విజితసుమశర
వందనము మహేశ కోటిఫలిసోమేశా॥ 12

కం॥ చ్యవన శమీక కచుర భా
ర్గవ గౌతమ కౌశి కాత్రి కశ్యప మాండ
వ్య వసిష్ఠులెన్నలే రన
శివ నిన్ను నుతింపఁగలన శ్రీసోమేశా॥ 13

కం॥ గిరిశ శితికంఠ శశిశే
ఖర శంకర స్మరహర హర గంగాధర యీ
శ్వర మృత్యుంజయ కిల్బిష [శా॥ 14
హర యని నినుఁదలఁతు నహరహము సోమే

కం॥ తబ్బిబ్బులేక నిను మది
నిబ్బరమగు బత్తి నిల్పి నెమ్మిభజింపఁ
గొబ్బునమ్మికందుసందను
నబ్బురముగఁ గావలేదె హరసోమేశా॥ 15

కం॥ రభసమున నిన్నుఁగొలిచిన
నభిమతములఁ బడయుటరుదె యాశ్రితపాలా
శుభకర యశోవిశాలా
త్రిభువనరక్షణసుశీల శ్రీసోమేశా॥ 16

కం॥ నిన్నుగను కనులు కన్నులు
నిన్నుఁబొగడు జిహ్వజిహ్వ నేరుపుమెయినీ
మన్ననగను జనుఁడు జనుఁడు
పన్నగధర యీశ కోటిఫలిసోమేశా॥ 17

కం॥ సర్వము నీవలనఁగలుగు
సర్వము నీవలనఁ బెరుఁగు సర్వము నీవే
సర్వము నీవలననడఁగు
సర్వమునీంద్రాంతరంగచర సోమేశా॥ 18

కం॥ వరమై యనంతశోభా
కరమై యుద్దండదనుజకాండమహాభీ
కరమై మానీంద్రమనో
హరమై నీమూర్తి తనరు హర సోమేశా॥ 19

కం॥ అల్లిన నీపదయుగ్మము
నెల్లపుడు భజింతుఁ గూర్మినీక్షింపవె నా
యుల్లమున భక్తివల్లిక
పల్లవములఁదనరఁ గోటిఫలిసోమేశా॥ 20

కం॥ శరణు మునీంద్రత్రాత్రా
శరణు భవమహాబ్ధిపోత శరణుప్రతీతా
శరణు మనోభవజేతా
శరణు రమాధీశ శాతశర సోమేశా॥ 21

కం॥ పామరుని నన్నుఁ గావఁగ
వేమఱు నిను నెడఁదనిల్పి వేఁడెదఁ బేర్మిన్
బాములఁ బాల్చినదొర నా
బాముల బరిమార్పు కోటిఫలిసోమేశా॥ 22

కం॥ చిమ్ముమి నీనయనమ్ములఁ
గ్రిమ్మ కృపాశీతశీకరమ్ముల నాపై
నమ్మెమి నీచరణాంబుజ
హమ్ములనెడఁ బాయననుచు హర సోమేశా॥

కం॥ జడముడిగల వేల్పా పా
ల్కడలిబుడుతపూవుఁదాల్ప కనికరమునఁ గ
వ్వడికోర్కెఁ దీరిచిన నీ
యడుగులకున్నగులిడుదు హర సోమేశా॥ 24

క౦ చామీకర చేలశరా
వేమాఱుదలంతునిన్ను వినయమునను సత్
ప్రేమమ్మున నోముఁగదే
యామయములఁజిక్కనీక హర సోమేశా॥ 25

క౦॥ హరితాపకకరుణఁగదా
చరితార్థుండవ్యే లోకసన్నుతచరితా
దురితార్ణవమగ్నుఁడనా
పరితాపముమాపు కోటిఫలిసోమేశా॥ 26

క౦॥ పాడెద నీగీతములన్
వేఁడెద ననుగావుమనుచు వేడుకమెయి నే
నాడెద నీమహిమంగొని
యాడెదఁ గృపఁబ్రోవుమీశ హర సోమేశా॥

క౦॥ వనువుమ నను నీసేవకుఁ
దనువుమ సాక్షాత్కరించి దనుజవినాశా
మనుపుమ నను ననవరతము
ననుపమకరుణార్ద్రదృష్టిహర సోమేశా॥ 28

క౦॥ తపమాచరింపనేరను
జపమాలికనైనఁ ద్రిప్పఁజాలను భవదీ
యపదార్చనవిధియు నెఱుఁగఁ
జపలాత్ముని నన్నుఁబ్రోవఁ జను సోమేశా॥29

కం॥ అలసుఁడని మిన్నకుండినఁ
గలధౌతాహార్యనిలయ గారవమున నేఁ
గొలువక నిమిషముకొంతో
పలుమాఱు వచియింపనేల భవ సోమేశా॥ 30

కం॥ అదనదియె వాసుదేవా
సదమలమతి నన్నుఁగావ సంతసమున నా
మదినిల్పి భజింతు భవ
త్పదరాజీవములఁ గోటిఫలిసోమేశా॥ 31

కం॥ బాలుని నను నీభక్తి
లోలుని, భవదీయపదసరోజస్మరణా
శీలుని, యుష్మత్సేవా
కేలిగనుజేయుమీశ శ్రీసోమేశా॥ 32

కం॥ ఆక్షీణదయాశీతల
వీక్షణముల నీక్షణమున వీక్షించి నను
రక్షింపవె భవగజహ
ర్యక్షా కేల్మోడ్తు నీకు హర సోమేశా॥ 33

కం॥ దయమాలితి నాయెడ ధన
వ్యయమా నన్బ్రోవ నీకు బాలిశుఁడనిసం
దియమా యిదినయమా హరి
[illegible]నగానితపద [illegible] —

కం॥ మాపుము ఘోరవిపత్తుల
నాఁపుము కల్మషమహౌఘు; మాశ్రితవరదా
చూపుము వివేకదీపికఁ
బాపుము నామాంధ్యతమము భవ సోమేశా॥

కం॥ మనవిం గైకొనుమయ్యా
యనయంబిట్లుండ నీకు న్యాయమటయ్యా
కనికరముఁజూపుమయ్యా
యనుమానమునెందకయ్య హర సోమేశా॥

కం॥ నీపదములఁ గొలిచెద బహు
ళాపదలఁదపించు నన్ను నాదరమునవే
గాపాడఁగడఁగుమీశా
పాపాలనుమీటి కోటిఫలిసోమేశా॥ 37

కం॥ రోసితిఁ గుత్సితపుఁబనులఁ
బాసితిఁ బామరులగోష్ఠి భవపాశములన్
గోసితి మది నీబానిసఁ
జేసితి ననుఁబ్రోవుమీశ శ్రీసోమేశా॥ 38

కం॥ వెలిగిబ్బనెక్కువానిని
వలిగుబ్బలిరాచకూఁతువలచినవానిన్
బలితోలు వలువవానిని
నెలదాలుచువానిఁ దలఁతునిను సోమేశా॥ 39

కం॥ కలకాలము నిను దివిష
త్తిలకా భజియింపఁగలని త్రిపురాసురసే
తల కావరమునడంచిన
యలకాధిపమిత్ర దేవ హర సోమేశా॥ 40

కం॥ ఆలింపవె నా మొఱవివె
పాలింపవె నన్ను నెపుడు భవదీయకృపా
లీలాంబుధిఁ దేలింపవె
హాలాహలపాన దైత్యహర సోమేశా॥ 41

కం॥ శరణంటిఁ జంద్రశేఖర
స్మరహర ననుఁగావుమంటి సర్వేశ భవ
చ్చరణముల నమ్మియుంటిని
బరికింపు మహేశ కోటిఫలిసోమేశా॥ 42

కం॥ అనయముఁ దలఁచినవారల
ననునయమునఁ బ్రోచె దనుచు నాసించిని
మనమున నిల్పి భజించితి [సుర
వనజభవార్చితపదాబ్జ భవ సోమేశా॥ 43

కం॥ చిత్తము మాయామోహపు
విత్తమునం జొక్కి స్రుక్కి వెసఁ బాపవుఁ బె
న్మొత్తమునం జిక్కెఁ గృపా
యత్తతమై యిఁ బ్రోవుమీశ హర సోమేశా॥

క॥ కూల్పఁగదె వృజినశైలముఁ
గాల్పఁగదె మదీయదుఃఖకాంతారము వే
దేల్పఁగదె భక్తివార్నిధి
నెల్పినను గానఁదగదె హరసోమేశా॥ 45

క॥ వందనమిదె బుధజనహరి
చందన నీచరణములకు సంరక్షిత సం
క్రందన నాహృదయాబ్జము
నందనయము నిన్నుఁదలఁతు హరసోమేశా॥

క॥ నిరతమునిను సేవించినఁ
గరివరదప్రముఖవినుత కాపాడవహో
సిరియాకు నెల్లఁ గాచితి
హర హర యనునంతమాత్రహర సోమేశా॥

క॥ ఎన్నఁటికిఁగలుగు నీదయ
యెన్నఁటికిఁ ఫలింపనాదు నీప్సితమిఁక నే
నెన్నఁటికిఁ గృతార్థుఁడగుదు
నన్నిటికిని నీవెదిక్కు హర సోమేశా॥ 48

క॥ సంతతము నిన్ను భక్తిం
జింతించిన దివ్యపదవి చేకుఱునని ధీ
మంతులనఁగ వింటిని గా
పంతపుఁగరుణాకరావె హర సోమేశా॥

కం॥ నెఱనమ్మితి వృషగామీ
మఱిమఱి కారుణ్యమూని మందుఁడనఁగనా
మొఱనాలకింపవేమీ
యఱనెంచఁబనేమి సామి హర సోమేశా॥50

కం॥ వినుమా నావిజ్ఞప్తిఁ
గనుమా కరుణార్ద్రదృష్టి గారవమునఁ జే
కొనుమా నను మానిధనము
యనుమానము నొందఘనము హరసోమేశా॥

కం॥ పాపమునను జిక్కితినని
తాపమునను బొరలుచుంటి దయఁజూడఁగదే
తాపసగణసేవితపద
పాపగహనదహన కోటిఫలిసోమేశా॥ 52

కం॥ యమకింకరులాగ్రహమునఁ
దమకించెడిపట్లనిల్వఁదరమే నన్నుఁగా
వు; మకించనుఁడ; నయో న్యా
యమ కించిత్కృపయు లేదె హర సోమేశా॥

కం॥ సూచనకున్నైన దురితవి
మోచన ననుఁబ్రోవఁదలఁపు వృషమవె కరు
లోచన యిదెమోక్షశ్రీ [గొ
యాచనకై వ్రాసుకొంటి హర సోమేశా॥54

కం॥ శంకర భక్తజనక్షే
మంకర నీపదములం దె మనసిడిసురరా
ట్కింకర భజింతు దైత్యభ
యంకర ననుఁగావసమయమయ సోమేశా॥

కం॥ ఘోరతరమైన భవకాం
తారమునను దాఁటిదెల్పఁ దావకచరణాం
భోరుహముల నెఱనమ్మితిఁ
గారుణ్యము మెఱయఁ బ్రోవఁగదె సోమేశా॥

కం॥ సకలామరమానితపద
వికలాత్ముఁడనై భవాబ్ధివీచికలమునిం
గికలంగితి ననుఁగనుఁగొను
మకలంక బ్రహ్మమీన హర సోమేశా॥ 57

కం॥ నీకన్న వేఱుదైవము
నీకన్న దయామయుండు నిశ్చయముగ నే
లోకాన లేమి నినునా
యాకాలమునక భజింతు హర సోమేశా॥58

కం॥ గతిఁగానక దీనతనొం
దితిఁగానఁ దలంతునెపుడుఁ దెల్పవె యిఁక నే
గతిదాఁటుదు నియ్యెడనే
నతిదారుణభవమహాబ్ధిహర సోమేశా॥ 59

కం॥ పరకామినీపరతన
స్థిరకాయమునమ్మి చెడితి సేవింపక ని
న్నరకాసురభంజననుత
వరకారుణ్యమునఁ బ్రోవు భవ సోమేశా॥ 60

కం॥ తేలునె? నీచందము నెఱ
వేఱునె? యెప్పుడైన నాయభీప్సిత; మకటా
మాఱునె? నాకల్మషతమ
మాఱునె? నాయవినయాగ్ని హర-సోమేశా॥

కం॥ విపరీతపుభోగములం
దపియించినపుడు మదిఁ దహతహపొడము
జపియింపఁగలనె? భవదీ [నిర్ణ
యపదంబులనిపుడగొల్తు హరసోమేశా॥ 62

కం॥ పతితుఁడనగు ననుఁగరుణా
మతిఁగనుఁగొనెదని సతంబు మదినెంచితినా
వెతఁగనకుండుట పాడియె
యతనుమదవినాశ! యీశ! హర! సోమేశా॥

కం॥ బూటకపుమోహసంసృతి
నాటకమున నాడుచుండు నను వేవృషరా
ఘోటక ప్రోవఁగరాఁగదె
హాటకగర్భాభినంద్య హర సోమేశా॥ 64

కం॥ మాన్యునిఁ జేయవె? ముని శత
మన్యునిగరుణాకటాక్షమాలికలనన్యుఁ
ధన్యుని జేయక యిమ్మెయి
నన్యునిగాఁదలఁపఁదగునె? హర సోమేశా॥ 65

కం॥ దేవ నరాశన కానన
దావ నను౦గాః రావె? తాపసజనసం
భావన నీసేవ భవమ
హావనధికి నావగాదె? హర సోమేశా॥ 66

క॥ కాంతావిలాసమయుడు
శ్చింతాపంకమునఁబడియెఁ జిత్తంబిఁకనో
యంతక బాహుబలాతిశ
యాంతక సత్పథముఁజూపు హర సోమేశా॥

కం॥ శీతకరాభరణ భవ
చ్ఛీతకటాక్షములఁబఱపి ధృతినీసేవా
శీతకుని నన్నుఁగావవె
శీతకుధరజాహృదీశ శ్రీసోమేశా॥ 68

కం॥ ఈరీతిమిన్నకుండిన
నేరీతి భవత్స్వరూపమీక్షింతుఁగృపా
వారాశిఁదేల్పు నతబుధ
వారాశివ గొల్తుఁ గోటిఫలిసోమేశా॥ 69

కం॥ వారణవర చర్మాంబర
ధారణ బహుతరకలుషవిదారణ త్రిజగ
త్కారణ ఘోరాసురరా
ణ్మారణ దయకల్మిఁబ్రోవునను సోమేశా॥ 70

కం॥ స్థిరమా జీవితమిఁకసుఖ
కరమా సంసరణవార్ధిఁగడవందరమా?
హర మావరశర ననుగను
పరమాదరమునను గోటిఫలిసోమేశా॥ 71

కం॥ తలిదండ్రులన్నదమ్ములు
చెలులుం జుట్టములటంచుఁ జిత్తమున వృథా
తలఁపులఁబడి నినుఁదలఁపక
పలవించితిఁ జాలఁ గోటిఫలిసోమేశా॥ 72

కం॥ దేవ నిను నాత్మఁదలఁచితిఁ
గావని చేసమయమనుచుఁ గాంక్షించివిప
ద్గ్రావనిచయ హరిహయ నీ
సేవనిరంతరమొనర్తు శ్రీసోమేశా॥ 73

కం॥ కొన్నాళులాటపాటలఁ
గొన్నాళ్లు వృథావివాదకుటిలత్వములం
గొన్నాళ్లు వెడగుఁజేతల
నన్నా గతియించెఁ గాలమది సోమేశా॥ 74

కం॥ ఖేదములనుబాపి వృథా
వాదములను జిక్కనీక పాలింపనిదే
మోదమునను దావకశుభ
పాదములనుగొల్తుఁ గోటిఫలిసోమేశా॥ 75

కం॥ కావరమునఁ గనుఁగానక
దేవర నినుఁగొల్వనైతి దీనునినను వే
గావనదనిదియె పరమద
యావనధీ జాగువలదు హర సోమేశా॥ 76

కం॥ దోషానాథవినుతచరణా
నానావిధ ఘోరకలుషనటనంబున నా
మానసమునట్టుకొనెనీ
పానిననుఁబ్రోవు కోటిఫలిసోమేశా॥ 77

కం॥ చొక్కితి భవత్కథాళికి
మొక్కితి నీయంఘ్రిపద్మములకుంగూర్మిన్
దక్కితిని నీదు సేవకుఁ
జిక్కితినిఁక నీకునేను శ్రీసోమేశా॥ 78

కం॥ పావక శశి రవి నయనా
నీవకదా? నిఖిలలోకనేతవు నన్నుం
దావకపదసరసీరుహ
సేవకతతిఁజేర్పుమీశ శ్రీసోమేశా॥ 79

కం॥ తగునా? ననుదుఃఖకరము
లగునా నావ్యథలఁద్రోయనకటా యిక నే
మగు? నాజీవిత; మెదిది
క్కగు? నాగవిభూష కలుష హరసోమేశా॥

కం॥ ఏలికవని నమ్మి నినుం
జాలికతోఁ గొల్వఁగలనె? సత్కరుణాద్రి
జ్యాలికలఁగావఁగదె? నా
పాలికరుగుదెంచి కోటిఫలిసోమేశా॥ 81

కం॥ అంకములకతనదుష్కృత
పంకమున మునుంగునన్నుఁ బాలింపవె? ని
శ్శంకఁజరింతు భవత్పద
పంకజముల నమ్మియుఁకను భవ సోమేశా॥ 82

కం॥ ఎందెందుఁబరీక్షించిన
నందందేయుందువందు; రాపన్నుని నర్గ
గుఁండింపకదర్శనమిడి
చెందింపు; మనంతపదవి శ్రీసోమేశా॥ 83

కం॥ జీవించినందులకు నిను
భావించుటకంటె వేఱుభాగ్యముగలదే
దేవా నాకానఁగవె? నీ
సేవాతత్పరతనెపుడు శ్రీసోమేశా॥ 84

కం॥ చీటికిమాటికి నిను నే
నేటికి భజియింపనైతి; నిఁక నామతినా
నాఁటికి నాకును మాయుధ
ధాటికి లోనయ్యెఁగావఁదగు సోమేశా॥ 85

కం॥ అంజలిఘటింతు త్వత్పద
కంజములకు నన్నుఁగావఁగఁ భక్తమనో
రంజన మదోద్ధత సుర
భంజన నెంజిలినిమాపు భవ సోమేశా॥ 86

కం॥ తమకంబున మాత్మసమా
గమమొనరిచినట్టి ఘోరకల్మషమేనిఁ
గమిచి యశంబందుట గా
తమి నీయుండనుగనుటగదా సోమేశా॥ 97

కం॥ మదినాహిత నిన్నుఁదలం
చెద; నాత్మముదంబుగదుర సేనకజనహృ
త్సదనా భక్తిమహోపం
పదనాకొసఁగఁగదె! కోటిఫలిసోమేశా॥ 88

కం॥ శివగాత్రి నిన్ను నొకపరి
స్తవమొనరుచు నేని నెట్టిపాతక్కుండైనఁ
భవబంధవిమోచనుఁడై
భవదాప్తుండగును కోటిఫలిసోమేశా॥ 89

కం॥ నిక్కపుభక్తిని తక్కఁ
బెక్కగతుల దిక్కులేక వినుతించుచు నే
మొక్కితివిఁక గ్రక్కున నా
యక్కఱ నెఱవేర్పరావె హర సోమేశా॥ 90

కం॥ క్రోలితిసినామనుధం
గ్రోలితి భవదీయచరణకమలార్చన; నో
పాలిత బుధసముదాయ వి
ఫాలిత దైతేయ కోటిఫలిసోమేశా॥ 91

కం॥ గుసగుసల నెవ్వరేనియు
నిసి వెలుఁగుండాల్ప! నన్ను నిందించిన నీ
యాసమకృపారసమున నా
వస చెడునే? మహేశ కోటిఫలిసోమేశా॥ 92

కం॥ కవనపులోపములను జగ
దవన తలంపకయ నన్ను నసురాభ్రమహా
పవన గనుంగొనఁగదే? పా
పవనదహన! యీశ! కోటిఫలిసోమేశా॥ 93

కం॥ జనమానిత విశ్వజ్ఞుఁడ
ఘనగున్నెవల్లి బాణకవివర్యునకుం
దనయుఁడ నతఁడు యలింగా
ఖ్యను బరఁగు భవద్భటుండ హర సోమేశా॥

కం॥ కుతుకమున నీమనోహర
శతకము నెవరైన విన్నఁ జదువ, లిఖింపన్
క్షితి సకలార్థముల నలరి
యతులితసుఖపదవి నొందుద్రు హర సోమేశా॥ 95

కం॥ శశి, పావక, ఇను, శశధర
వరసంఖ్యలవిఖలు శాలివాహనశకవ
త్సరమున నెలువడె; నియ్యది
చితము విరాజిల్లుఁ గాత శ్రీసోమేశా॥ 96

కం॥ అరయఁగ నలనామకవ
త్సర చైత్రమునందు శుద్ధదశమీ బుధవా
సరమున నీకృతినొసఁగితిఁ
జరితార్థతనొంద నాదుజని సోమేశా॥ 97

కం॥ పావనతనొందె మామక
జీవనము భవత్కృపా విశేషమున జగ
త్పావన! ధన్యుఁడనైతి బు
ధావన! వనజాక్షవినుత! హర! సోమేశా॥ 98

కం॥ జయ! జయ! దితభవపాశా!
జయ! జయ! దాక్షాయణీశ! జయజయ గిరిశా!
జయ! జయ! దురితవినాశా!
జయ! జయ! సర్వేశ! యీశ! జయ సోమేశా॥ 99

కం॥ మంగళము నీకు దేవా!
మంగళము గిరీశ! నీకు మంగళసంభవా!
మంగళము పార్వతీశా!
మంగళమార్త్తానహితయుత సోమేశా॥ 100

సమాప్తము.

బాలకవి; గున్నేపల్లి అఘయలింగముగారిచే
రచియింపఁబడిన గ్రంథములు.

1 గాస్త్రీ శ్రీగాయి (నవల)

2 కుశలవ గాపాయ లఘుటీకాసమన్వితము

3 వసూనిరాత్రి ... కృతి పద్యములు)

4 శ్రీబస్విసర్వారాయశతకము. నీతిప్రబోధకము

5 శ్రీకృష్ణవినిర్యాణము.

6 మిత్రద్రోహము (నవత్రికథ)

7 హరిశ్చంద్రము (గద్యపద్యాత్మకము)

8 స్వయంకృతాపరాధము (...)

9 సీతాపవాదము.

రోషియాబీబి.

ఇందు నిరుపమాన మహాసౌందర్యరాశియగు "రోషియాబీబి" యను నొక మహమ్మదీయ యువతి యందు శ్రీశివాజీమహారాజు చూపిన పరకాంతా పరాఙ్ముఖత్వము వర్ణింపఁబడినది.

13566